# కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలే

- కాంగ్రెస్, బీజేపీ వాళ్ల మాటలు నమ్మితే గోసపడుతం
- పదేళ్లలోనే ఆదర్శంగా తెలంగాణ
- రానున్న ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే
- రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- చొప్పదండిలో సుంకె నామినేషన్ కార్యక్రమానికి హాజరు



బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు హారతిపడుతున్న మహిళలు, పక్కన వినోద్‌కుమార్

చొప్పదండి, నవంబర్ 8 : కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మోసపూరిత వ్యాఖ్యలను నమ్మి ఓటు వేస్తే రాష్ట్రంలో కరెంటు కోతలు తప్పవని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ హెచ్చరించారు. తెలంగాణ వస్తే కరెంటు సమస్య ఉంటుందని ఆనాడు కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. కానీ నేడు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని స్పష్టం చేశారు. పదేళ్లలోనే తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపామని, ఆ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. బుధవారం చొప్పదండి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నిర్వహించిన ప్రచార సభలో మాట్లాడారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో 35 ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని, ఉమ్మడి జిల్లాకు నాలుగు మెడికల్ కాలేజీలను మంజూరు చేయించామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటలే కరెంటు సరిపోతుందని అంటున్నారని, ప్రజలు గమనించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు ప్రచారం కోసం వస్తే.. మీరు గతంలో ఏం చేశారు? ఇప్పుడు గెలిస్తే ఏం చేస్తరు? అని నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోతే గోసపడతామని సూచించారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి తన బాధ్యత అని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి –సాంబయ్య, ఎంపీపీలు చిలుక రవీందర్, పర్లపెల్లి వేణు, శ్రీరాం మధుకర్, మేన్నేని స్వర్ణలత–రాజనర్సింగరావు, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య– వినయ్, పునుగోటి ప్రశాంతి–కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మురళీకృష్ణారెడ్డి, దూలం బాలగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, మామిడి తిరుపతి, ఎల్కపల్లి లచ్చయ్య, వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్ర శేఖర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి గంట్ల జితేందర్‌రెడ్డి, నవీన్‌రావు, పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతే

ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల డిపాజిట్ గల్లంతుకావడం ఖాయం. నేను స్థానిక బిడ్డను. నేను లోకల్. ఇక్కడే పుట్టిన కాబట్టే ఇక్కడ అభివృద్ధి చేసి చూపిస్తున్నా. స్థానికేతరులు వచ్చి ఇక్కడ ఏమీ చేయలేదు. ఇప్పుడు మళ్లీ వచ్చి ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్య పెట్టాలని ప్రయత్నిస్తున్నరు. నేను మేజర్ పంచాయతీగా ఉన్న చొప్పదండిని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి ₹100కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేస్తున్నా. ప్రజలు ఆలోచించాలి. మాది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం. ప్రజల కోసం పని చేసే కేసీఆర్‌ను ముచ్చటగా ముడోసారి ముఖ్యమంత్రిని చేయాలి. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోకుండా మరోసారి స్థానికుడైన నన్ను గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.

*- సుంకె రవిశంకర్, చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి*



ఎన్నికల ప్రచారసభలో హాజరైన కార్యకర్తలు, పార్టీ శ్రేణులు

## సుంకె నామినేషన్‌కు మద్దతుగా తరలిన నాయకులు

బోయినపల్లి, నవంబర్ 8: చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ బుధవారం చొప్పదండిలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా బోయినపల్లి మండలకేంద్రం నుంచి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్ సాగర్‌రావు, ఉమ్మడి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కొనుకటి లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు నామినేషన్‌కు మద్దతుగా తరలివెళ్లారు.

## నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నడపొద్దు

ఇల్లంతకుంట, నవంబర్ 8: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు నడిపితే చర్యలు తప్పవని ఎస్‌ఐ దాస సుధాకర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పెద్దలింగాపూర్‌లో చేరు ఎల్లం కిరాణం దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం అందింది. ఈ మేరకు ఎస్‌ఐ సుధాకర్, సిబ్బందితో కలిసి దుకాణంలో తనిఖీలు నిర్వహించగా 24 బీర్లు, 4 లీటర్ల మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ మధు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

## కేక్ కోసి.. స్వీట్లు పంచి

గంభీరావుపేట/సిరిసిల్ల రూరల్, నవంబర్ 8: గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకుడు ఒన్నాల వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీలో చురుకుగా వ్యవహరిస్తున్న వెంకటేష్ జన్మదినం సందర్భంగా ఆశీర్వదిస్తూ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. జిల్లా కేంద్రంలోని నాఫ్స కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను కలిసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో నేతలు వంగ సురేందర్‌రెడ్డి, ఓరుగంటి నర్సింహులు, మేడ రవి, జోగు రాజయ్య, సేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నేత సిలువేరి నర్సయ్య జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. బద్దెనపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తర్వాత సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సమక్షంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజ య్య, పడిగెలరాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, కోడి అంతయ్య, బైరి నేని రాము, ములిగే దుర్గయ్య, గుగ్గిల్ల ఆంజనేయులు, కర్కబోయిన కుంటయ్య, బుస్స లింగం తదితరులు ఉన్నారు.

## బాధితులకు కొండూరి ఆర్థిక చేయూత

గంభీరావుపేట, నవంబర్ 8: మండల కేంద్రానికి చెందిన నూనె సతీశ్ వారం రోజుల క్రితం మానేరు వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి నాఫ్సకాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సమకూర్చిన ₹10 వేల నగదును బుధవారం బీఆర్‌ఎస్ నేతలు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటూ, ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోగు లింగంయాదవ్, నాయకులు చేరాల వెంకటస్వామిగౌడ్, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, వహీద్, శ్రీనివాస్ ఉన్నారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

వేములవాడ రూరల్, నవంబర్ 8: వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకుడు ఎండీ రఫిక్ (48)కు బుధవారం గుండెపోటు రాగా, కుటుంబసభ్యులు దవాఖానకు తరలించేలోపే మృతి చెందాడు. రఫిక్ గతంలో నమిలిగుండుపల్లి సర్పంచ్‌గా, కో–ఆప్షన్ సభ్యుడిగా కొనసాగాడు. మృతి విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రంగు వెంకటేశ్, సర్పంచులు, మైనార్టీ నాయకులు నమిలిగుండుపల్లికి చేరుకొని రఫిక్ కుటుంబసభ్యులను ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

చందుర్తి ,నవంబర్8: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ కోరారు. బుధవారం మండలంలోని రామన్నపేట,తిమ్మాపూర్,ఆశిరెడ్డిపల్లె గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నేర చరిత్ర కలిగిన వారిని బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఇక్కడ కేంద్రసాయుధ బలగాల అసిస్టెంట్ కమిషనర్ కన్యాలాల్, ఎస్‌ఐ సిరిసిల్ల అశోక్, సిబ్బంది, కానిస్టేబుల్ రవి ఉన్నారు.

### చిక్కాల వాహనం తనిఖీ

సిరిసిల్ల రూరల్, నవంబర్ 8: తంగళ్లపల్లి మండలం జిల్లెల శివారులోని చెక్‌పోస్టులో బుధవారం హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు వస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కారును పోలీసులు,ఎన్నికల అధికారులు తనీఖీ చేశారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తనీఖీలకు సంపూర్ణ సహకారం అందించారు.

### చెక్ బౌన్స్ కేసులో ఒకరికి జైలు

గాంధీ చౌక్, నవంబర్ 8: చెక్ బౌన్సు కేసులో ముద్దాయికి సంవత్సరం జైలు శిక్ష ఖరారు చేస్తూ జిల్లా న్యాయమూర్తి ప్రేమలత బుధవారం తీర్పు చెప్పారు. 2012లో సిరిసిల్లకు చెందిన గడప బాలరాజు, చొప్పదండి వెంకటరమణ వద్ద ₹8 లక్షలు అప్పు తీసుకుని చెక్కు ఇచ్చాడు. అనంతరం చెక్కును బ్యాంకులో వేయగా బౌన్సు అయ్యింది. దీంతో బాధితుడు కేసు వేశాడు. కేసును విచారించిన మెజిస్ట్రేట్ 2022 ఏప్రిల్ 1న బాలరాజుకు సంవత్సరం జైలు శిక్ష విధించారు. అయితే బాలరాజు కింది కోర్టు తీర్పును సవాలు చేస్తూ జిల్లా కోర్టును ఆశ్రయించాడు.

## నగదు చోరీ నిందితుల అరెస్టు

- ₹ రెండు లక్షల నగదు, బైక్ స్వాధీనం
- అరెస్టు వివరాలను వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్



అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, నవంబర్ 8: రిటైర్డ్ ఉద్యోగి చేతిలో నుంచి నగదు దొంగిలించిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను చోరీ జరిగిన రెండు గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన సిలుముల రాజనర్సు మంగళవారం తన పెన్షన్ డబ్బును స్థానిక యూనియన్ బ్యాంక్‌లో వేయడానికి వెళ్లాడు. వోచర్‌లో రూ. ₹2,30,000కు బదులుగా ₹2,50,000 అని రాసి బ్యాంక్‌వారికి డబ్బులు ఇచ్చాడు. ఇందులో ₹20,000 తక్కువగా ఉన్నాయని బ్యాంక్ అధికారులు చెప్పగా ఇంటివద్ద ఉన్నాయి తీసుకొస్తాను అని చెప్పి, తన వెంట తెచ్చుకున్న డబ్బును ప్లాస్టిక్ కవర్‌లో తీసుకొని ఇంటికి నడుచుకుంటూ వెళ్లాడు. మార్గంమధ్యలో నటరాజ్ థియేటర్ సంధికి చేరుకోగానే ఇద్దరు బైక్ మీద వచ్చి వెనకాల కూర్చున్న వ్యక్తి బండి దిగి రాజనర్సు చేతిలో ఉన్న డబ్బును గుంజుకుని మళ్లీ బండిపై ఎక్కిపారిపోయారు. బాధితుడు సిలుముల శంకర్‌నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన టౌన్ సీఐ ఉపేందర్ తన క్రైమ్‌టీం సిబ్బందితో కలిసి రెండు గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. సుభాష్‌నగర్‌కు చెందిన ఇద్దరు నిందితులైన కవ్వంపల్లి హరీశ్, శాప అరవింద్‌ను చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.2,30,000, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించి అరెస్టు చేసిన టౌన్ సీఐ ఉపేందర్, టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, కానిస్టేబుళ్లు పుల్కం శ్రీనివాస్, శ్రీకాంత్, అక్సర్, తిరుపతిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.